# భారతీయ రిజర్వ్ బ్యాంక్

www.rbi.org.in

RBI/2015-2016/168

DPSS(CO) RTGS No.492/04.04.002/2015-2016 సెప్టెంబర్ 1, 2015

RTGS లో భాగస్వామి సంస్థల

ఛైర్‌మేన్, మ్యానేజింగ్ డైరెక్టర్,

చీఫ్ ఎక్జెక్యూటివ్ ఆఫీసర్

అమ్మా/అయ్యా,

**<u>RTGS కాల అవధుల్లో మార్పు</u>**

"సెప్టెంబర్ 1 నుండి, రెండవ, నాలుగవ శనివారాల్లో బ్యాంకులకు శెలవు; పనిచేసే శనివారాలలో రిజర్వ్ బ్యాంక్ సహకార సేవలు" అన్న అంశంపై ఆగస్ట్ 28, 2015 న విడుదలచేసిన పత్రికా ప్రకటన సం. 2015-2016/528 దయచేసి చూడండి.

2. అందులో చెప్పబడినట్లు, రెండవ, నాలుగవ శనివారాల్లో RTGS నిర్వహింపబడదు. అయితే, పనిచేసే శనివారాల్లో, రోజంతా నిర్వహింప బడుతుంది. భవిష్యత్తులో నిర్ధారిత తేదీన విలువ ఆధారంగా చేయవలసిన లావాదేవీలు, (future value dated) ఒకవేళ ఆ తేదీ, రెండవ లేక నాలుగవ శనివారం అయినట్లయితే, RTGS, క్రింద చర్యకై చేపట్టబడవు

3. సెప్టెంబర్ 1, 2015 నుండి RTGS పని వేళలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

| క్రమ సంఖ్య | కాల/కార్య వివరణ | శనివారాలతో సహా నెలలో అన్ని రోజులు (రెండవ మరియు నాలుగవ శనివారాలు మినహా) |
|---|---|---|
| 1. | కార్య కలాపాల ఆరంభం | 08. 00 గం. |
| 2. | మొదటి ముగింపు (వినియోగదారుల లావాదేవీలు) | 16. 30 గం. |
| 3. | తుది ముగింపు (ఇంటర్ బ్యాంక్ లావాదేవీలు) | 19. 45 గం. |
| 4. | ఐ డి ఎల్ రివర్సల్ | 19. 45 గం. – 20. 00 గం. |
| 5. | కార్యకలాపాల ముగింపు | 20. 00 గం. |

4. ఈ సర్క్యులర్, పేమెంట్ & సెటిల్‌మెంట్ సిస్టమ్స్ ఏక్ట్ 2007, సెక్షన్ 10 (2) క్రింద జారీ చేయబడింది.

5. దయచేసి ఇది అందినట్లు తెలియజేయవలెను

నీలిమా రాంటెకె

జనరల్ మేనేజర్

పేమెంట్ & సెటిల్‌మెంట్ సిస్టమ్స్ విభాగము, కేంద్రీయ కార్యాలయము, 14 వ అంతస్తు ,

కేంద్రీయ కార్యాలయ భవనము, షహీద్ భగత్ సింగ్ రోడ్, ఫోర్ట్, ముంబయి -400001

ఫోన్; (91-22) 22691557; ఇ-మైల్: cgmdpssco@rbi.org.in